March 2016

మార్చి 2016

# విజిలెంట్

A Monthly Journal of SBISUHC

*Rights without duties make anarchy Duties without rights make slavery*

\- Francis Bacon

*Eternal Vigilance is the price of liberty* - Jawaharlal Nehru

## విశిష్ట వ్యక్తిత్వానికి - ఉత్కృష్ట సన్మానము




స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియ స్టాఫ్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ గుంటూరు వారి వార్షిక సర్వసభ్య సమావేశము గుంటూరు పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో 28.2.2016నాడు సభ్యుల కోలాహలము మధ్య ఘనంగా నిర్వహించబడింది.

మన సర్కిల్ యూనియన్ అధ్యక్షులు కామ్రేడ్ యం.వి.మురళి మరియు ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వి.వి.యస్.ఆర్. శర్మ, సభ్యుల జయజయ నినాదాల మధ్య మంగళ వాద్యాలు మిన్నంటి మ్రోగ వందలాది సభ్యులు వెంట తరలిరాగ అశ్వరథారూఢులై సభామందిరానికి చేరుకున్నారు.

ఆనాటి సమావేశానికి గుంటూరు సొసైటీ అధ్యక్షులు కా॥ సయ్యద్ అబ్దుల్ సలాం అధ్యక్షత వహించగా కా॥ యం.వి. మురళిగారు ముఖ్య అతిథిగాను, కా॥ వి.వి.యస్.ఆర్. శర్మగారు విశిష్ట గౌరవ అతిథిగాను పాల్గొన్నారు.

కా॥ సయ్యద్ అబ్దుల్ సలాం తమ అధ్యక్షోపన్యాసంలో ఆనాటి సమావేశము ఆవశ్యకత గురించి సభ్యులకు వివరించారు. కా॥ యం.వి.మురళిగారి గురించి మాట్లాడుతూ విశిష్టమైన వ్యక్తిత్వం, సమగ్రదృష్టి, బ్యాంకింగ్ రంగ ఉద్యోగుల సంక్షేమ అవసరాలపై సంపూర్ణ అవగాహన, ఓర్పు, అనుకున్నది సాధించగలిగే నేర్పరితనము, నిజాయితీ కలిగిన వ్యక్తిగా అభివర్ణించారు. అలాంటి గొప్ప వ్యక్తి మన గడ్డపై పుట్టడము మన అందరి అదృష్టమని, జాతీయస్థాయిలో ఆల్ ఇండియా యస్.బి.ఐ. స్టాఫ్ ఫెడరేషన్ మరియు నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ బ్యాంకు ఎంప్లాయీస్ ప్రధాన కార్యదర్శిగాను, యూ.ఎఫ్.బి.యు కన్వీనర్గాను బ్యాంకింగ్ రంగ ఉద్యోగుల సంక్షేమానికి అహర్నిశలు శ్రమించి తన దీక్షా దక్షతలను దేశం నలుమూలల తెలియజెప్పిన గొప్ప వ్యక్తి కా॥ యం.వి. మురళి అని ఉద్ఘాటించారు.


కా॥ యం.వి. మురళి తమ ప్రసంగంలో ప్రస్తుతం బ్యాంకింగ్ రంగంలో వస్తున్న మార్పులకనుగుణంగా మన శక్తి సామర్థ్యాలను, నైపుణ్యతను మెరుగుపరచుకోవాలని, బ్యాంకింగ్ వ్యవస్థ ప్రైవేటీకరణ జరిగితే సంభవించే తదనంతర పరిణామాలను సభ్యులకు వివరించారు.

సాంకేతికపరంగా బ్యాంకింగ్ రంగంలో సంభవిస్తున్న త్వరితగతి మార్పులకనుగుణంగా మనల్ని మనం మలచుకోవాలని తద్వారా బ్యాంకు అభివృద్ధి కొరకు పాటుపడాలని, తత్ఫలితంగా కొత్త ఉద్యోగ నియామకాలు బ్యాంకులో జరిగేలా కృషి చేయాలని సభ్యులకు






తన అజ్ఞానాన్ని తెలిసికోవడమే నిజమైన జ్ఞానం.



దిశానిర్దేశము చేసారు. యువరక్తం యూనియన్‌లో చేరడము వలన నూతన ఉత్సాహం, ఒరవడి ఉంటుందని, ఈ సర్కిల్ యొక్క సభ్యులు ఎల్లవేళలా తమ పోరాట ప్రతిమను కనబరుస్తూ నాయకత్వాన్ని బలపరుస్తూ యూనియన్ పతాకాన్ని మరింత ఎత్తుకు తీసుకెళ్ళాలని కోరారు. అపవాదులు, అభాండాలకు అతీతంగా నాయకులు కూడా సభ్యులకు అహర్నిశలు సేవలు అందించి సభ్యులయొక్క సంక్షేమానికి కృషి చేయాలని నాయకులకు ఉపదేశించారు. నాయకుడన్నవాడు తను దేదీప్యమానంగా వెలుగుతూ, తను కరిగిపోతున్నా తోటి కార్మికులకు వెలుగును ప్రసాదించాలని కోరారు. నాయకుల వ్యక్తిత్వం దెబ్బ తీయటము కోసం కొన్ని స్వార్థపరశక్తులు కొంత నిజాన్ని మరికొంత అబద్ధాన్ని మేళవించి దాని భూతద్దంలో చూపిస్తూ దాన్నే నమ్మించే ప్రయత్నము చేస్తూ సామాజిక విలువలకు తిలోదకాలు వదులుతూ వ్యవస్థను పతనం చేయడానికి ప్రయత్నిస్తుంటాయి. ఆ శక్తుల ప్రయత్నాలను వమ్ము చేయడానికి మనలో ప్రతి ఒక్కరూ పాటు పడాలని కోరారు. మనస్సుకు హత్తుకొనేలా, సందేశాత్మకంగా సాగిన కా॥యం.వి. మురళిగారి ప్రసంగాన్ని సభలో ఆశీనులైన ప్రతిఒక్కరూ అత్యంత ఆసక్తిగా ఆద్యంతం ఆలకించారు.

మన యూనియన్ ప్రధాన కార్యదర్శి కా॥ వి.వి.యస్.ఆర్. శర్మ సభికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రస్తుత తరుణంలో యాజమాన్యం ఆలోచనా సరళి నూతన పోకడలు పోతున్నదని ఈ ధోరణి వల్ల భవిష్యత్తులో కొన్ని అవాంతరాలు ఎదురయ్యే అవకాశాలున్నాయని అన్నారు. బ్యాంకింగ్ రంగంలో సంభవిస్తున్న సాంకేతిక విజ్ఞానపరమైన మార్పులవల్ల భవిష్యత్తులో పేపరు రహిత బ్యాంకింగ్ విధానం అమలులోనికి రానున్నదని తద్వారా సిబ్బంది ఆవశ్యకత తగ్గడమేగాక, తత్ఫలితంగా ఉద్యోగ నియామకాలు తగ్గుముఖం పట్టే పరిస్థితి ఉత్పన్నమయ్యే ప్రమాదముందని ఆవేదన వ్యక్తం చేసారు.

ఈ రాబోయే పరిణామాలను దృష్టిలో ఉంచుకొని సభ్యులు జాగురూకతతో వ్యవహరించి 'సిబ్బంది' ఆవశ్యకతను పెంచాలని మరియు బ్యాంకులో పనిచేసేటప్పుడు తప్పనిసరిగా సిస్టమ్స్ మరియు ప్రొసిజర్స్ తూచా తప్పకుండా అమలు పరచాలని సభ్యులను కోరారు. రాబోయే కాలంలో కూడా యూనియన్ ప్రతిష్ఠను ఇనుమడింపజేసే విధంగా ప్రతి సభ్యుడు కష్టపడాలని కోరారు. కా॥ మురళిగారు అందించిన సేవలో వారి సతీమణి శ్రీమతి నాగమణిగారి పాత్ర అధికమని వారి పరోక్ష త్యాగమే ఇటువంటి మహానాయకుని సేవలు అందుకునే అవకాశం మనకు లభించిందని అందువల్ల యూనియన్ సభ్యులందరి తరుపున సభాముఖంగా ఆమెకు ధన్యవాదాలు తెలియజేసారు. సన్మాలకు, సత్కారాలకు విముఖత చూపే విశిష్ఠ వ్యక్తిత్వము కా॥ మురళిగారిదని సభ్యులకు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమాలు ఏ రోజు అయితే మొదలు పెడతారో ఆ రోజునుండే తన మనస్సు పదవివిరమణ దిశగా మళ్ళుతుందని, తను చేయవలసిన పనులు ఇంకా చాలా ఉన్నాయని, కావున తనను ఆ దిశగా తీసుకొని వెళ్ళవద్దని సున్నితంగా తిరస్కరించిన గొప్ప వ్యక్తి మన మహానాయకుడు కా॥ మురళిగారని అన్నారు. అటువంటి మహనీయుని సన్మానించుకోవడం ప్రతి ఒక్క సభ్యుడు తనను తాను సన్మానించుకోవటమే అని సగర్వంగా తెలియ చెప్పారు. కా॥ మురళి గారి పదవీ విరమణ బాధాకరమైనదైనప్పటికి సంస్థాగతంగా అనివార్యమైనదని ఆవేదన వెలిబుచ్చారు. పరిస్థితులకు అనుగుణంగా మన భావనలు మార్పు చెందవలసిన ఆవశ్యకతను సభ్యులకు తెలియజేశారు. మన సర్కిల్ యూనియన్‌కు జాతీయ స్థాయిలో పూర్వ వైభవాన్ని తీసుకొచ్చిన వ్యక్తి, బ్యాకింగ్ రంగ కార్మికుల శక్తి కా॥ మురళి అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు. భారతదేశ బ్యాంకింగ్ రంగ కార్మికోద్యమ మహానాయకుడు మన కా॥ మురళి






ద్వేషాన్ని ద్వేషంతో చల్లార్చలేము. ప్రేమాభిమానాలతో చల్లార్చగలము.




గారు 30.4.2016న రిటైర్ అవుతున్న సందర్భంగా మాడ్యూల్ సభ్యులందరూ సన్మానము చేయాలనుకుంటున్నారని దానిని స్వీకరించవలసిందిగా కా॥ మురళిగారిని మన ప్రధాన కార్యదర్శి కా॥ శర్మగారు సభాముఖంగా కోరారు. ఈ సన్మాన కార్యక్రమాన్ని ప్రప్రథమంగా మాడ్యూల్ ఆఫీస్ బేరర్స్, ఆ తరువాత సొసైటీవారు, యాజమాన్యంవారు, ఆఫీసర్స్ అసోసియేషన్, యస్.సి.యస్.టి. వెల్ఫేర్ అసోసియేషన్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ చివరగా అన్ని రీజియన్ల లోకల్ సెక్రటరీలతో యూనిట్ సభ్యులందరూ పాల్గొని జయప్రదం చేశారు. కా॥ పి. అరుణ వందన సమర్పణతో ఆనాటి సమావేశం ముగిసింది.

## విరాళాలు

| పేరు | బ్రాంచి | విరాళం |
|---|---|---|
| జి.వి. రమణ | పుంగనూరు | 10,116/- |
| ఎస్. పద్మావతి & ఎస్. నాగేంద్రరావు | పెద్దాపురం | 10,000/- |
| వి. మైథిలి | CPPC, హైదరాబాదు | 5,116/- |
| జె. విశ్వాసకుమారి | ఒంగోలు | 5,116/- |
| ఎస్. సత్యన్నారాయణ | చేగుంట | 2,516/- |
| టి. కృష్ణకుమార్ | A.O, విశాఖపట్నం | 2,116/- |
| బి. హిమబిందు | PBB, ఒంగోలు | 1,116/- |
| ఎ. రాంజి | సారపాక | 1,116/- |
| కె. వెంకటేశ్వరరావు | ఉయ్యూరు | 1,116/- |
| ఎన్. సౌజన్య | దేవరపల్లి | 1,116/- |
| యు. నరసింహమూర్తి | దేవరపల్లి | 1,116/- |
| ఎమ్. శ్రీనివాస్ | RACPC-I, హైదరాబాదు | 1,116/- |
| కె. సురేష్ | LCPC, విజయవాడ | 1,116/- |
| ఎమ్. సూర్యరావు | RACPC-I, హైదరాబాదు | 1,000/- |
| వై. శ్రీనివాసరావు | AO, హైదరాబాదు | 835/- |

**యూనియన్‌పై అభిమానంతో విరాళాలనందించిన ఈ కామ్రేడ్లందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.**

# FASCINATING FACTS

- You shed a complete layer of skin every 4 weeks
- After petrol, coffee is the largest item bought and sold
- The first metered taxi was introduced in 1907
- The Chinese used fingerprints as a method of identification as far back as AD 700
- A Sphygmomanometer measures blood pressure
- The revolving door was invented in 1888
- Minus 40$^{0}$C is exactly the same temperature as minus 40$^{0}$F
- Cars were first started with ignition keys in 1949
- To crack a whip the tip must be travelling faster than the speed of sound
- There is enough petrol in a full tank of a Jumbo Jet to drive the average car 4 times around the world
- Sir Isaac Newton was 23 when he discovered the law of gravity
- The lie detector was invented in 1921
- The drinking straw was invented in 1886
- Red light has the highest wavelength
- Paper money was first used in China
- According to the old English time system a moment is 1 and a half minutes
- Oxygen, carbon, hydrogen and nitrogen make up 90% of the human body
- Light is electro magnetic radiation
- A car travelling at 80kph (50mph) uses half of its fuel to overcome wind resistance
- Gunpowder is formed by mixing charcoal, saltpetre and sulphur
- Giraffes have no vocal cords
- Most birds eat twice their body weight each day
- A group of whales is called a pod
- The bones of a pigeon weigh less than its feathers
- Dolphins can hear underwater sounds from 24km (15miles) away
- The fingerprints of koala bear are indistinguishable to that of a human
- Americans spend $10 million a day on potato chips

**అసూయ, అత్యాశ, ఆగ్రహం, పరుషవాక్యాలు వీటిని వదిలినవాడు సజ్జనుడు.**

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం



హైదరాబాద్ స్థానిక ప్రధాన కార్యాలయంలో ఎస్.బి.ఐ. మహిళా ప్రగతి సేవా సమాజం ఆధ్వర్యంలో 14.3.2016న అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మన సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ హర్‌దయాళ్ ప్రసాద్ హాజరుకాగా, మన యూనియన్ ప్రియతమ అధ్యక్షులు కా॥ ఎం.వి.మురళి విశిష్ట అతిథిగా, గౌరవ అధ్యక్షులుగా మన ప్రధాన కార్యదర్శి కా॥ వి.వి.యస్.ఆర్. శర్మ, ఆఫీసర్ అసోసియేషన్ అధ్యక్షులు కా॥ సుక్కయ్య హాజరయ్యారు.

ముందుగా మన చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ హర్‌దయాళ్ ప్రసాద్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రాముఖ్యాన్ని వివరిస్తూ మన బ్యాంకులో కూడా మహిళా ప్రగతి సమాజం ఈ విధమైన కార్యక్రమాలను నిర్వహించటం అభినందనీయమన్నారు.

మన యూనియన్ అధ్యక్షులు కా॥ ఎం.వి.మురళి మాట్లాడుతూ గతం 30 సం॥లుగా మహిళా ప్రగతి సేవా సమాజం ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తోందని వారు అంకితభావంతో పనిచేయడం ఆనందంగా ఉన్నదన్నారు. దీనికి యూనియన్ తన ప్రోత్సాహాన్ని అందిస్తున్నదని, రాబోయే రోజుల్లో కూడా ఈ సహకారం కొనసాగుతుందని తన ప్రగాఢ విశ్వాసం వెలిబుచ్చారు.

మన ప్రధాన కార్యదర్శి కా॥ వి.వి.యస్.ఆర్. శర్మ మాట్లాడుతూ ఈ సమాజం భవిష్యత్తులో కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలన్నారు. యూనియన్ ఎప్పుడూ మహిళలకు ప్రాధాన్యం ఇస్తోందని, మహిళా ఉద్యోగుల సంఖ్య ప్రస్తుతం 50% ఉండటం వల్ల ఈ అవసరం మరింత పెరిగిందన్నారు. యూనియన్ కల్పిస్తున్న అనేక అవకాశాలను అందిపుచ్చుకొని మరింత ఎదగాలని చెప్పారు.

ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కా॥ సుక్కయ్య మాట్లాడుతూ ఇటువంటి సభలో సందేశం ఇవ్వటం సంతోషకరంగా ఉందన్నారు. మహిళలు అన్ని రంగాలలో పోటీపడుతూ తమ శక్తి సామర్థ్యాలను నిరూపించుకుంటున్నారని అన్నారు. అందులో భాగంగానే మహిళలు ప్రమోషన్లను తీసుకుని వృత్తిని ఛాలెంజింగ్‌గా తీసుకొని పని చేస్తున్నారన్నారు.

మహిళా సమాజం అధ్యక్షురాలు శ్రీమతి సి. సంధ్య సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. తాము ఈ కార్యక్రమాలను నిర్విఘ్నంగా కొనసాగించటం వెనక తమకు చేయూతనందించి ప్రోత్సహిస్తున్న బ్యాంక్ ఉద్యోగులు, అధికారులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

మహిళాప్రగతి సేవా సమాజం తరపున వివిధ సంస్థలకు విరాళాలు అందజేశారు. వివిధ పోటీలలో పాల్గొని గెలిచిన విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ సమావేశానికి అసోసియేషన్ మరియు యూనియన్ కార్యవర్గసభ్యులు హాజరయ్యారు. సమాజం కార్యదర్శి శ్రీమతి బి.కృష్ణప్రియ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు ఒక 'స్కిట్'వేసి అందరినీ ఆహ్లాదపరిచారు. ఆనాటి సమావేశం శ్రీమతి పద్మశ్రీ వందన సమర్పణతో ముగిసింది.

## శ్రీకాకుళం

శ్రీకాకుళం లో జరిగిన అంతర్జాతీయ మహిళా సమాజం సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీకాకుళం రీజినల్ మేనేజర్ శ్రీమతి మేరీ సగాయ మాట్లాడుతూ సమాజంలో మహిళలను గౌరవించవలసిన బాధ్యత అందరిపైనా ఉన్నదనీ, బ్యాంకు సిబ్బందిలో ఉన్న మహిళలను కూడా తోటి సహోద్యోగులు గౌరవంగా చూడాలని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన రాంలక్ష్మణ్ జంక్షన్ బ్రాంచి మేనేజర్ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి అందరూ తోడ్పడాలని, మహిళలపట్ల అంకితభావం పెరగాలని అన్నారు.

అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ కా॥ ఆర్.నరేంద్రమాట్లాడుతూ మహిళా దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు. మొట్టమొదటి మహిళా ఛైర్ పర్సన్‌గా ఉన్న శ్రీమతి అరుందతి భట్టాచార్యగారిని కొనియాడారు.

సమావేశంలో పాల్గొన్న ఆఫీసర్స్ జోనల్ సెక్రటరి కా॥ పి.వి. రామ్ జీ, శ్రీకాకుళం రీజినల్ సెక్రటరి కా॥ ఎం. రమేష్ ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ సమావేశంలో బ్యాంకుసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఈ జన్మను సద్వినియోగం చేసుకోవటం చేత కాక లేని జన్మను గురించి ఆలోచించటం అజ్ఞానం.



### ఏలూరు

8.3.2016వ తేదీన ఏలూరు బజార్ బ్రాంచిలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథి శ్రీమతి వి. నాగమణి డి.ఎమ్.హెచ్.ఎన్.పి. మాట్లాడుతూ కస్టమర్ సర్వీస్ అందించటంలో స్టేట్ బ్యాంకు ఉద్యోగులు ఎల్లప్పుడూ ముందంజలో ఉంటారని తెలుపుతూ మహిళా ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళా ఉద్యోగులు శ్రీమతి నాగమణి గారిని సన్మానించి మెమెంటో బహూకరించారు. AGM రంగరాజన్ గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లోకల్ సెక్రటరి కా॥ టి.ఎన్.వి. ప్రసాద్ వందన సమర్పణతో ముగిసింది.

### విజయవాడ

మాడ్యూలు ఉపప్రధాన కార్యదర్శి కా॥ పి.యల్.ప్రకాశ్ ముఖ్య అతిథిగా పాల్గొన్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం విజయవాడలో అత్యంత వైభవంగా జరిగింది.

కా॥ ప్రకాశ్ మాట్లాడుతూ పిల్లలను బాధ్యతగా మంచి విలువలతో పెంచిన నాడు ఒక్క చక్కటి సమాజం సాధ్యమవుతుందన్నారు. స్త్రీల యొక్క భాగస్వామ్యం యూనియన్ కార్యక్రమాలలో పెరగాల్సిన అవసరం ఉందని, దానికోసం మహిళలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా అసిస్టెంట్ జనరల్ సెక్రటరీలు కా॥ జి.వి. రమణ మరియు కా॥ వి. భవానీ ప్రసాద్‌లు సభనుద్దేశించి ప్రసంగించారు. చివరగా పోటీలలో విజేత లయిన వారికి బహుమతి ప్రదానం చేశారు.




## సభలు - సమావేశాలు

### కృష్ణ రీజియన్-2 రీజనల్ కమిటీ మీటింగ్




మన కృష్ణ రీజియన్-2 రీజనల్ కమిటీ మీటింగ్ ఫిబ్రవరి 6, 2016న విజయవాడ మెయిన్ బ్రాంచ్‌లో ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. విజయవాడ మాడ్యూలు అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ కా॥ జి.వి.రమణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాడ్యూలు డిప్యూటీ జనరల్ సెక్రటరీ కా॥ పి.ఎల్. ప్రకాశ్ విచ్చేశారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ కా॥ వి. భవాని ప్రసాద్, రీజనల్ సెక్రటరీ కా॥ కె. శ్రీనివాసమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీలు కా॥ జి.ఎస్.ఎన్. మూర్తి, కా॥ జి.వి.ఎస్. భాస్కరరావులు పాల్గొన్నారు.

డి.జి.ఎస్. కా॥ ప్రకాశ్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ మీటింగ్‌లో లోకల్ సెక్రటరీలకేకాక సభ్యులకు కూడా భాగస్వామ్యం కల్పించడం ద్వారా సభ్యులకు కూడా విషయ పరిజ్ఞానం, ఇతర బ్రాంచిలలోని సమస్యలపట్ల అవగాహన ఏర్పడతాయని తెలిపారు. ప్రస్తుత యాజమాన్య పద్ధతి కేంద్రీకృత విధానం ద్వారా అన్ని అంశాలను మానిటర్ చేసే విధంగా పరిణమించిందని అన్నారు. రానున్న కాలంలో సాధించుకోవల్సిన హక్కుల కోసం సంఘటితంగా పోరాడి మరింత ఐకమత్యంతో యూనియన్‌ను పటిష్ఠ పరచాలని తెలిపారు.

ఈ సభకు అధ్యక్షత వహించిన కా॥ జి.వి. రమణ ప్రసంగిస్తూ సీనియర్ సభ్యులు కొత్తగా వచ్చిన వారికి దిశానిర్దేశం చేయవలసిన ఆవశ్యకతను వివరించారు. మనం సాధించుకున్న హక్కులను కాపాడుకోవాలంటే సంఘటితంగా ఉండాలని కోరారు. బ్యాంకు అభివృద్ధిలో మన అభివృద్ధి కూడా ఇమిడి ఉందని దానికోసం మనం పాటుపడాల్సి ఉందని తెలిపారు. తదుపరి పదవ వేతన సవరణ ఒప్పందం ద్వారా మనకు లభించిన ప్రయోజనాలను వివరించారు.

మాడ్యూలు అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ కా॥ వి. భవానిప్రసాద్ మాట్లాడుతూ సభ్యులు ప్రాథమిక హక్కులను మర్చిపోతున్నారని,

ప్రతి గడిచిన రోజూ మనమేదైనా నేర్చుకున్నదై వుండాలి.

ప్రశ్నించడం మొదలు పెట్టినపుడే మన హక్కులు మనకు లభిస్తాయని తెలిపారు.

కా॥ కె. శ్రీనివాసమూర్తి సభ్యుల సందేహాలకు వివరణలు తెలుపుతూ వారి సమస్యలకు సూచనలు ఇస్తూ సభ్యులు బ్యాంక్‌లో విధుల నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలను, మెళకువలను వివరించారు.

ఈ సభలో ఆర్గనైజింగ్ సెక్రటరీలు కా॥ జి.ఎస్.ఎన్.మూర్తి, కా॥ జి.వి.ఎస్. భాస్కరరావులు కూడా సభ్యులకు తగిన సూచనలు సలహాలు యిచ్చారు.

విజయవాడ మెయిన్ బ్రాంచ్ సభ్యులు ఎంతో ఉత్సాహంగా ఏర్పాటు చేసిన ఈ సభ ఆ యూనిట్ లోకల్ సెక్రటరీ కా॥ వి.వి.యస్.యస్. శర్మ వందన సమర్పణతో ముగిసింది.

## విజయవాడ మాడ్యూలు – తూర్పుగోదావరి రీజియన్ 1 రీజనల్ కమిటీ మీటింగ్




విజయవాడ మాడ్యూలు తూర్పుగోదావరి జిల్లా రీజనల్ కమిటీ సమావేశం 7.2.2016వ తేదీన రాజమండ్రి ఇన్నీస్‌పేట బ్రాంచి ఆవరణలో మాడ్యూలు ఉపప్రధాన కార్యదర్శి కా॥ పి.ఎల్. ప్రకాశ్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో లోకల్ సెక్రటరీలు మరియు సభ్యులు హాజరైనారు.

ముందుగా కా॥ పి.ఎల్. ప్రకాశ్ మాట్లాడుతూ లోకల్ సెక్రటరీలుగా ఉన్నవాళ్ళు సభ్యుల మంచిచెడ్డలు చూస్తూ, సేవా దృక్పధం తో పనిచేయాలని ఆ పదవిని అలంకారప్రాయంగా ఉపయోగించు కోకూడదని సూచించారు. సభ్యుల సమస్యలను పరిష్కరించటం వలన వచ్చే మానసిక తృప్తి వెలకట్టలేనిదన్నారు. తాము మెంబర్ల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. ఈ సందర్భంగా బ్రాంచిలలో సభ్యులు ఎలా ఉండాలో, లోకల్ సెక్రటరీలు సభ్యుల సమస్యలపై ఎలా స్పందించాలో కూడా తెలిపారు

అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ కా॥ భవానీ ప్రసాద్ మాట్లాడుతూ యూనియన్ మరింత అభివృద్ధికి సూచనలను, అభిప్రాయాలను మెంబర్ల నుంచి కోరారు. నాయకులు ఎల్లప్పుడూ సభ్యుల వెన్నంటి ఉండి వారికి దిశానిర్దేశం చేస్తూనే ఉంటారని చెపుతూ సభ్యులలో ఉత్తేజాన్ని నింపారు. ఈ సందర్భంగా పదవ వేతన సవరణ అమలులో మన యూనియన్ అధ్యక్షులు కా॥ ఎమ్.వి. మురళి గారి సమర్ధనాయకత్వాన్ని, ముందు చూపును కొనియాడారు.

అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ కా॥ జి.వి. రమణ మాట్లాడుతూ సభ్యులు బ్రాంచ్ మేనేజర్ల పరిధిలోని విషయాలలో తలదూర్చి అవి తమ వ్యక్తిగత సమస్యల్లాగా ఆలోచిస్తూ వాటి పరిష్కారానికి కష్టపడవలసిన అవసరంలేదని, వాటిని వదిలివేయడమే ఉత్తమమని ప్రతిపాదించారు. రీజియన్లలో ఏర్పడిన కొన్ని సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలను సభ్యులకు వివరించి అవగాహనను పెంచేప్రయత్నం చేశారు. యూనియన్ అభివృద్ధికి అందరూ పాటు పడాలని కోరారు.

ఈ సమావేశంలో పాల్గొన్న రీజియన్ సెక్రటరీలు కా॥ జి.వి.ఎస్. ప్రసాద్, కా॥ బి. త్రిమూర్తులు సభ్యుల సమస్యలకు తగిన వివరణను ఇచ్చారు. ఆర్గనైజింగ్ సెక్రటరీలు కా॥ జి.ఎస్.ఎన్.మూర్తి, కా॥ బి. ఆదంరాజు, కా॥ జి.వి.ఎస్. భాస్కరరావు సభ్యుల నుద్దేశించి ప్రసంగించారు. వందన సమర్పణతో ఆనాటి సమావేశం ముగిసింది.

## గుంటూరు మాడ్యూల్ – నరసరావుపేట రీజియన్ రీజనల్ కమిటీ మీటింగ్



నరసరావుపేట పట్టాభిరామస్వామి ఆలయప్రాంగణంలోని ఫంక్షన్ హాల్‌లో నరసరావుపేట రీజియన్–5 రీజియనల్ కమిటీ సమావేశం మాడ్యూల్ డి.జి.యస్. కామ్రేడ్ పి. ప్రసాద్ అధ్యక్షతన యూనియన్ స్ఫూర్తిని చాటేవిధంగా 07.02.2016న పండగ వాతావరణంలో జరిగింది.

నరసరావుపేట రీజియన్ యాక్టివిస్టులు, సభ్యులు దాదాపు 300 మంది ఈ సమావేశానికి హాజరై ఉత్సాహభరితంగా యూనియన్‌కు జై కొడుతూ నినాదాలు చేసి మాడ్యూల్ ఆఫీస్ బేరర్లకు ఘనస్వాగతం పలికారు.

సమావేశం ప్రారంభంలో మాడ్యూల్ ఆఫీస్ బేరర్లు జ్యోతిప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొని కామ్రేడ్ వై. తారకనాథ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

ఈ సభలో నరసరావుపేట రీజియన్‌లోని 39 యూనిట్ల లోకల్ సెక్రటరీలు తమ యూనిట్లలోని సమస్యలను తెలియజేస్తూ యూనియన్ బలోపేతానికి తమవంతు కృషి చేస్తామంటూ ప్రసంగించారు.

లోకల్ సెక్రటరీల ప్రశ్నలకు రీజనల్ సెక్రటరీ కామ్రేడ్ వి.ఎస్.ఆర్. సుధాకరరావు తగు రీతిలో సమాధానాలను చెప్పి ఆకట్టుకున్నారు. మాడ్యూల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ పి. ప్రసాద్, రీజియన్ ఇన్‌చార్జి మరియు అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ ఎన్. శ్రీనివాసాచార్యులు లోకల్ సెక్రటరీల ప్రశ్నలకు సమాధానం చెబుతూ యూనియన్ సంఘటితశక్తిగా ఎదిగేందుకు మెంబర్లు తోడ్పడాలని పిలుపునిచ్చారు. సభ్యులకు దశ, దిశ నిర్దేశించే విధంగా వారి ప్రసంగం సాగింది.

ఈ కార్యక్రమంలో మాడ్యూల్ ఆఫీస్ బేరర్లందరూ ఉత్సాహంగా పాల్గొని యూనియన్ స్ఫూర్తిని చాటిచెప్పేలా చక్కని ప్రసంగాలు చేశారు.

నరసరావుపేట లోకల్ యూనిట్ల లోకల్ సెక్రెటరీలు మరియు సభ్యులు సభహుందాగా జరిగేవిధంగా ఏర్పాట్లను పర్యవేక్షించారు. నరసరావుపేట ఆర్.బి.వో. లోకల్ సెక్రెటరీ కామ్రేడ్ పి.యం.వి.రామకృష్ణ వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

## తిరుపతి మాడ్యూల్ - అనంతపురం రీజియన్ 1 రీజనల్ కమిటీ మీటింగ్




తిరుపతి మాడ్యూలు అనంతపురం రీజియన్-1 రీజినల్ కమిటీ మీటింగు అనంతపురం పట్టణంలో 13.2.2016వ తేదీన మాడ్యూలు ఉపాధ్యక్షులు కా॥ వి. వేంకటేశ్వర్లు అధ్యక్షతన ఉత్సాహభరితమైన వాతావరణంలో జరిగినది.

ఈ సమావేశానికి అనంతపురం చుట్టుప్రక్కల బ్రాంచిలనుండి లోకల్ సెక్రటరీలు, సభ్యులు హాజరైనారు. సమావేశానికి వచ్చిన మాడ్యూలు నాయకులకు సభ్యులు నినాదాలతో సాదర ఆహ్వానం పలికి సభామందిరానికి తోడ్కొని వెళ్ళారు. సమావేశంలో పాల్గొన్న లోకల్ సెక్రటరీలు వెలువరచిన అనేక సందేహాలను నివృత్తి చేస్తూ మాడ్యూలు ఉపప్రధాన కార్యదర్శి కా॥ ఎల్. చంద్రశేఖర్ మరియు రీజియన్ ఇన్‌ఛార్జి, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ కా॥ కె.వి.యస్.ఎన్. మూర్తి తగిన వివరణ ఇచ్చారు.

సమావేశానికి హజరైన రీజనల్ సెక్రటరీ కా॥కె.ఖాదర్‌భాషా, ఆర్గనైజింగ్ సెక్రటరీ (OBC) కా॥ రఘురామ్ యాదవ్ సభ్యుల నుద్దేశించి ప్రసంగించారు.

అనంతరం పట్టణం లోకల్ సెక్రటరీలు ఈ సమావేశానికి తగిన ఏర్పాట్లను చేసి విజయవంతంగా జరుపుకోడానికి తోడ్పడ్డారు. వందనసమర్పణతో ఆనాటి సమావేశం ముగిసింది.

## తిరుపతి మాడ్యూల్ - అనంతపురం రీజియన్ 2 రీజనల్ కమిటీ మీటింగ్




ఎమ్మిగనూరులో 14 ఫిబ్రవరి, 2016న అనంతపురం రీజియన్-2 రీజనల్ కమిటీ మీటింగ్ జరిగింది. తిరుపతి మాడ్యూలు వైస్ ప్రెసిడెంట్ కా॥ వి. వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. మాడ్యూలు డి.జి.ఎస్. కా॥ ఎల్. చంద్రశేఖర్ ఎ.జి.ఎస్. కా॥ కె.వి.ఎస్.ఎన్. మూర్తి, రీజనల్ సెక్రటరీ కా॥ ఎం.కృష్ణయ్యలు ఈ మీటింగులో పాల్గొన్నారు.

డి.జి.ఎస్. కా॥ ఎల్. చంద్రశేఖర్ విజ్ఞప్తి మేరకు లోకల్ సెక్రటరీలు వారి యూనిట్లలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. తదుపరి వారి సమస్యలకు తగు పరిష్కారాలను సూచించడం జరిగింది.

చివరగా మీటింగ్‌లో పాల్గొన్న యూనియన్ ప్రతినిధులు తమ తమ సూచనలు తెలుపుతూ సభను ఉద్దేశించి ప్రసంగించారు.

## WHAT TO EAT TO SLEEP BETTER

Every one of us would like to believe that when we call it a day and our head hits the pillow, a sweet dream awaits us. In a world where our daily life moves faster than we can keep up with, getting sound sleep becomes a nightly struggle. For most of us there's a lot of tossing and turning and for some it is a mere fantasy. While the best advice that anyone would give you is to ease out, the importance of our diet is often overlooked.

According to Doctors From an Ayurvedic perspective, warm milk is the best remedy. Ideally one should have water at sunrise and milk at moonrise. Gastric discomfort is the most common cause of disrupted sleep and to avoid it one should opt for foods that are light and soothing. Foods like guava, asparagus and soups are preferred and medicinal plants like ashwagandha and bramhi work wonders in case of severe sleep disorders'

Here's a simple rule to catch more - eat right to sleep tight. Load up on these foods that will leave you rested and restored.

**1. Warm Milk**

You may call it an old wives' tale but here's the science. Milk is a great sleep supporter. It contains tryptophan, an amino acid which converts into serotonin. Serotonin is known to induce calming effects in the brain. Lack of calcium is also one of the most common causes of disturbed sleep patterns, so get your fill.

**2. Cherries**

Believe it or not a bowlful of cherries can send you off to sleep. Cherries are one of the few natural foods that contain melatonin. Melatonin is a hormone produced by the pineal gland in the brain. It is known to regulate your sleep and wake cycles and control the internal body clock.

**3. Bananas**

Bananas can help bring a satisfying sleep because they contain magnesium and potassium - both of which are natural muscle-relaxants. They are also packed with the good carbs that make you feel sleepy. Sweet potato is another great source of sleep inducing carbohydrates.

**4. Flaxseeds**

Flaxseeds are a good source of omega-3 acids, magnesium and tryptophan. Magnesium acts as a muscle relaxant. Tryptophan helps in releasing serotonin, the pleasure hormone and omega 3 acids are known to reduce instances of anxiety and depression.

**5. Almonds**

Instead of waking up to a handful of almonds, try sleeping over some. Just like bananas and flaxseeds, almonds are dense with magnesium that will help you catch more quality shut-eye. Besides this, they help in regulating your blood sugar levels while sleeping. Walnuts are great too as they contain tryptophan.

**6. Honey**

Experts recommend a tablespoon of honey for a good night's sleep. The natural sugars present in honey increase the insulin levels in our body and allow tryptophanto enter the brain which releases chemicals that relax the body. Your liver may run out of glycogen at night which may lead to the release of stress hormones. Consuming honey is great for storing glycogen.

Doctors recommend that one should eat at least 45 minutes to an hour before bedtime. Besides this, a head massage or soaking feet in hot water for a couple of minutes helps to relax the muscles and nerves.

## e-CIRCULARS ISSUED DURING FEBRUARY - 2016

DEARNESS RELIEF PAYABLE TO BANK'S PENSIONERS FOR THE MONTHS FEBRUARY 2016 TO JULY 2016 DEARNESS RELIEF PAYABLE TO FAMILY PENSIONERS FOR THE MONTHS FEBRUARY 2016 TO JULY 2016

CDO/P&HRD-PM/90/2015 - 16 DATED 4/2/2016

STAFF: MISCELLANEOUS FLEXI TIME SCHEME

CDO/P&HRD-PM/91/2015 - 16 DATED 4/2/2016

STAFF:: MISCELLANEOUS PAYMENT OF DEARNESS ALLOWANCE FOR THE MONTHS OF FEBRUARY, MARCH & APRIL 2016

CDO/P&HRD-IR/92/2015 - 16 DATED 5/2/2016

NATIONAL AUTOMATED CLEARING HOUSE (NACH) PROCEDURAL GUIDELINES

NBG/AGNYBKG-NACH/9/2015 - 16 DATED 8/2/2016

PERSONAL BANKING ADVANCES NEW EL SCHEME FOR STUDIES ABROAD: SBI GLOBAL ED-VANTAGE

NBG/PBU/PL-EDUCATION/58/2015 - 16 DATED 8/2/2016

INTRODUCTION OF NEW PRODUCT FOR INB CUSTOMERS SBI HOLIDAY SAVINGS ACCOUNT

NBG/PBU/LIMA-SB/25/2015 - 16 DATED 8/2/2016

NATIONAL AUTOMATED CLEARING HOUSE (NACH)

NBG/AGNYBKG-NACH/11/2015 - 16 DATED 9/2/2016

TAILOR MADE FAMILY FLOATER GROUP MEDICLAIM POLICIES

CDO/P&HRD-PM/93/2015 - 16 DATED 9/2/2016

INTERNET BANKING: GIFT CARD ONLINE PURCHASE FACILITY FOR RETAIL INB CUSTOMERS

CS&NB/CS&NB-GC/30/2015 - 16 DATED 11/2/2016

OPENING OF ACCOUNTS WITH WELCOME KITS AND ISSUE OF CHEQUE BOOKS NEED FOR A CAUTIOUS APPROACH

NBG/PBU/LIMA-OPEN AC/27/2015 - 16 DATED 16/2/2016

10TH BIPARTITE SETTLEMENT/JOINT NOTES DATED 25.05.2015 BETWEEN IBA AND WORKMEN UNIONS AND OFFICERS' ASSOCIATION-2ND & 4TH SATURDAY AS HOLIDAY AND OTHER SATURDAY OF THE MONTH AS FULL WORKING DAYS

NBG/BOD-GB/80/2015 - 16 DATED 18/2/2016

SECURITY PRECAUTIONS DURING LONG HOLIDAYS / WEEKENDS

CDO/SECURITY-SEC PRE/1/2015 - 16 DATED 20/2/2016

FESTIVAL ADVANCE THROUGH HRMS

CDO/P&HRD-IR/98/2015 - 16 DATED 20/2/2016

GROUP INSURANCE SCHEME FOR EMPLOYEES SAMPOORN SURAKSHA SCHEME-MASTER POLICY NO. 82001572405

CDO/P&HRD-PM/99/2015 - 16 DATED 24/2/2016

**Members may send their suggestions / contributions to the Editor, Vigilant either by post to Union Office or through e-mail ID : sbisuhc.vigilant@gmail.com**

Editor, Printed & Published by : V.V.S.R. SARMA, General Secretary, SBISUHC, C/o. SBI Buildings, Bank Street, Hyderabad-500 095.
Printed at : Mallikarjuna Press, Hyderabad - 500 029.